**ఆర్‌బీఐ**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 'రిస్క్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్-2024 అవార్డును జూన్ 16న అందుకుంది. రిస్క్ కల్చర్, అవగాహనను మెరుగుపరిచినందుకు ఆర్‌బీఐకు ఈ అవార్డు దక్కింది. కొంత కాలంగా కస్టమర్లకు అందించే సేవల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆయా బ్యాంకులపై ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటుంది. లండన్‌కు చెందిన పబ్లిషింగ్ హౌస్ సెంట్రల్ బ్యాంకింగ్ ఏటా ఈ అవార్డులను అందజేస్తుంది.



# పారిస్ ఒలింపిక్స్ - 2024

- 33వ ఒలింపిక్స్ జూలై 26 నుంచి ఆగస్ట్ 11 వరకు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో నిర్వహించారు. ప్రపంచ క్రీడల్లో ఆధిపత్యం కోసం అమెరికా, చైనా పోరాడితే, ఒలింపిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన కోసం భారత్ కృషి చేసింది. టోక్యోలో సాధించిన పతకాల కంటే పారిస్‌లో పతకాల సంఖ్య తగ్గింది. 17 రోజుల పాటు జరిగిన విశ్వక్రీడల్లో రెండు అంకెల్లో పతకాలు సాధించాలనే లక్ష్యం నెరవేరలేదు. టోక్యో ఒలింపిక్స్ పతకాల పట్టికలో 48వ స్థానంలో నిలిచిన భారత్, పారిస్ ఒలింపిక్స్‌లో ఒక రజతం, ఐదు కాంస్యాలతో 71వ స్థానంలో నిలిచింది. పతకాల సాధనలో 2008లో 50, 2012లో 55, 2016లో 67, 2020లో 48వ స్థానంలో ఉన్నాం. 124 ఏళ్లలో భారత్ సాధించిన పతకాలు కేవలం 41 మాత్రమే. ఇందులో స్వర్ణాలు 10, రజతాలు 10, కాంస్యాలు 21. భారత జనాభాలో సుమారు 12వ వంతు జనాభా కలిగిన జపాన్ 3వ స్థానంలో ఉంది. నెదర్లాండ్స్ 6వ స్థానంలో ఉంది. ఈ దేశ జనాభా 1.7 కోట్లు. ఢిల్లీ జనాభాలో సగం. అంటే సుమారు ఐదు లక్షల మందికి ఒక పతకం వచ్చినట్టు. టోక్యోతో పోలిస్తే పతకాలు తగ్గినా క్రీడాకారుల సామర్థ్యం మెరుగుపడిందనే ప్రశంసలు వినిపిస్తున్నాయి. పతకాలు ఖాయమనుకున్న బ్యాడ్మింటన్, బాక్సింగ్, రెజ్లింగ్, ఆర్చరీలో వెనుకబడిపోయాం. ఫైనల్‌కు చేరుకున్న రెజ్లర్ వినేశ్ ఫొగాట్ 100 గ్రాముల బరువుతో అనర్హతకు గురయ్యింది.



- 8.5 సెంటీమీటర్ల వ్యాసం ఉండే పతకాలపై గ్రీకు విజయ దేవత నైకీ, మరో వైపు పారిస్ ఒలింపిక్స్ చిహ్నం ఉంటుంది.
- ప్రారంభంలో 1896లో ఏథెన్స్‌లో విజేతకు రజతం, రన్నరప్‌లకు కాంస్యం ఇచ్చేవారు.
- 1904 నుంచి స్వర్ణం, రజతం, కాంస్య పతకాలు ఇవ్వడం ప్రారంభించారు.
- 1960 రోమ్ ఒలింపిక్స్ నుంచి అథ్లెట్ల మెడలో వేసే పద్ధతి వచ్చింది. అంతర్జాతీయ

నుంచి వాటి తయారీలో నిర్వాహకులు శ్రద్ధ తీసుకుంటారు. పారిస్‌లో పసిడి పతకం తయారు చేయడానికి భారత కరెన్సీలో రూ. 86 వేలు అవుతుంది. 1912 స్టాక్‌హోం ఒలింపిక్స్ వరకు పసిడి పతకాలంటే పూర్తిగా పసిడితోనే తయారుచేసేవారు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఒలింపిక్ నిర్వహణ వ్యయాలు తగ్గించే క్రమంలో స్వర్ణ పతకం తయారీలో మార్పులు చేశారు.

**సమాచారం**

| | |
|---|---|
| ప్రారంభం- | జూలై 26 |
| ముగింపు- | ఆగస్టు 11 |
| ప్రారంభ వేదిక- | జార్డిన్స్ డు ట్రొకాడెరో |
| ముగింపు వేదిక- | స్టేడ్ డి ఫ్రాన్స్ స్టేడియం |
| ఐవోసీ- అధ్యక్షుడు- | థామస్ బాచ్ |
| ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం- | జూలై 14 |
| ఫ్రాన్స్ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు- | టోని ఎస్టాంగ్యూట్ (మాజీ కనోయిస్ట్) |
| పారిస్ ఒలింపిక్ థీమ్- | గేమ్స్ వైడ్ ఓపెన్ (ఈ గేమ్స్‌లో అందరూ పాల్గొనాలి) |
| భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షులు- | పీటీ ఉష |
| పారిస్ మేయర్- | అనే హిడాల్గో |
| భారత క్రీడల శాఖ మంత్రి- | మన్‌సుఖ్ మాండవీయ |
| భారత క్రీడాకారుల బృందానికి చెఫ్ డి మిషన్‌గా వ్యవహరించింది- | గగన్ నారంగ్ |
| ఫ్రాన్స్ పతాకధారులు- | ఫ్లొరెంట్ మనాడు, మెలినా రాబర్ట్ మికాన్ |
| ప్రారంభ వేడుకల్లో భారత పతాకధారులు- | పీవీ సింధు (బ్యాడ్మింటన్), ఆచంట కమల్ (టేబుల్ టెన్నిస్) |
| ముగింపు వేడుకల్లో భారత పతాకధారులు- | మనూ భాకర్ (షూటింగ్), పీఆర్ శ్రీజేశ్ (హాకీ) |
| ఒలింపిక్ పరేడ్‌లో మొదటి దేశం- | గ్రీస్ |
| ఒలింపిక్ పరేడ్‌లో భారత్ 84వ దేశం | |
| ఒలింపిక్ పరేడ్‌లో చివరి దేశం- | ఫ్రాన్స్ (205) |
| ఒలింపిక్ ప్రారంభకులు- | ఇమాన్యేయేల్ మాక్రాన్ (ఫ్రాన్స్ అధ్యక్షుడు) |
| ప్రారంభ వేదిక- | సెన్ నదీ తీరంలోని జార్డిన్స్‌డు ట్రొకాడెరో |
| ముగింపు వేదిక- | స్టేడ్ డి ఫ్రాన్స్ |
| తొలి పతక విజేత (కాంస్య)- | ఇస్లామ్ సత్పయేవ్, అలెగ్జాండర్ లీ- కజకిస్థాన్ (10 మీ. ఎయిర్ రైఫిల్ షూటింగ్ మిక్స్‌డ్ టీం ఈవెంట్‌లో) |
| తొలి పసిడి పతక విజేత- | హువాంగ్, షెంగ్- చైనా (10 మీ. ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీం ఈవెంట్‌లో) |
| భారత్ నుంచి తొలి పతక విజేత- | మనూ భాకర్ (కాంస్యం-10 మీ.ఎయిర్ పిస్టల్‌లో) |
| ఒలింపిక్స్‌లో వ్యయం- | రూ.81,432 కోట్లు |
| ఫ్రాన్స్ జాతీయ గీతం- | లా మార్సెయిలైజ్ |
| మొత్తం పాల్గొన్న దేశాలు- | 206 |
| మొత్తం క్రీడలు- | 32 |
| మొత్తం క్రీడాంశాలు- | 329 |
| అత్యధికంగా పతకాలు ఉన్న క్రీడ- | ఆక్వాటిక్స్ (49 మెడల్స్) |
| అత్యధికంగా పతకాలు ఉన్న రెండో క్రీడ- | అథ్లెటిక్స్ (48 మెడల్స్) |
| పాల్గొన్న మొత్తం క్రీడాకారులు- | 10,500 |
| పాల్గొన్న పురుష క్రీడాకారులు- | 5250 |
| పాల్గొన్న మహిళా క్రీడాకారులు- | 5250 |
| క్రీడా వేదికలు- | 16 |
| ఐవోసీ ఏర్పడింది- | 1894, జూన్ 23 |
| ఐవోసీ ప్రధాన కార్యాలయం- | లౌసాన్ (స్విట్జర్లాండ్) |
| బారత్ పాల్గొన్న క్రీడా విభాగాలు- | 16 |
| భారత్ అథ్లెట్లు పోటీపడిన పతకాంశాలు- | 69 |
| భారత్ అథ్లెట్లు బృందం- | 117 |
| సిబ్బంది- | 140 |
| ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొన్న వారు- | ఐదుగురు |
| తెలంగాణ నుంచి పాల్గొన్న వారు- | ముగ్గురు |
| లాస్ ఏంజెల్స్ క్రీడల చైర్‌పర్సన్- | కేసీ వాసర్ మెన్ |

**ఒలింపిక్స్ నినాదం (మోటో)**

- సిటియస్, ఆల్టియస్, ఫార్టియస్. ఈ లాటిన్ పదాలకు అర్థం అత్యంత వేగం, అత్యంత ఎత్తు, అత్యంత బలం.
- 1894 నుంచి ఉన్న ఒలింపిక్ నినాదానికి 140 ఏళ్ల తర్వాత 'కమ్యూనిటర్' అనే పదాన్ని జోడించారు. ఈ మాటకు అర్థం 'కలిసి కట్టుగా' అని.

**పతకం**

ఒలింపిక్ కమిటీ కొన్ని ప్రమాణాలను నిర్దేశించింది. ఒలింపిక్ పతకానికి ఒక వైపు క్రీడలకు అతిథ్యం ఇస్తున్న వేదిక వివరాలు, లోగో ఉంటాయి. మరో వైపు గ్రీకు దేవత నైకి బొమ్మ కూడా ఉంటుంది. పతకంలో తొలి క్రీడలు జరిగిన పానాథేనిక్ స్టేడియం కూడా కనిపిస్తుంది.

- ఒలింపిక్‌లో గెలిచిన క్రీడాకారులకు ఇచ్చే పతకాలకు ఒక విశిష్టత ఉంది. అనాది

ప్రస్తుతం స్వర్ణ పతకం బరువు 529 గ్రాములు ఉండగా, అందులో బంగారం ఆరు గ్రాములే. అంటే గోల్డ్ మెడల్‌లో ఉండేది 1.3 శాతం మాత్రమే. రజత పతకాన్ని రజతంతోనే చేస్తారు. కాంస్య పతకాన్ని కాపర్, జింక్, టిన్ వంటి ఖనిజాల మిశ్రమంతో తయారు చేస్తున్నారు.

**మస్కట్**

- ఫ్రిజెస్ పారిస్ ఒలింపిక్స్ మస్కట్ పేరు. ఫ్రాన్స్, చారిత్రక, సంప్రదాయ టోపీలైన ఫ్రిజియన్ క్యాప్‌లు దృష్టిలో పెట్టుకొని ఈ మస్కట్‌కు రూపం ఇచ్చారు. ఈ టోపీలు స్వేచ్ఛ, విప్లవం ఫ్రెంచి రిపబ్లిక్‌కు సూచికలు. ఫ్రాన్స్ జాతీయ చిహ్నంలోని ఎరుపు, తెలుపు, నీలం రంగులతో ఈ మస్కట్‌ను తయారు చేశారు. పెద్ద కళ్లు, పొడవైన కాళ్లతో త్రిభుజాకారంలో ఉన్న ఈ మస్కట్‌లను చారిత్రక సందర్భాల్లో ఫ్రాన్స్ ప్రజలు ఎక్కువగా ధరిస్తారు. పారిస్ చివరిగా ఆతిథ్యమిచ్చిన 1924 ఒలింపిక్స్‌లోనూ ఇవి కనిపించాయి.
- ఒలింపిక్స్‌లో కొత్త క్రీడలు- బ్రేక్ డ్యాన్స్, కయాక్ క్రాస్ (కనోయ్ స్లాలోమ్) అథ్లెట్లు నీటిపై దూసుకెళ్తూ పతకం కోసం రేసులో పోటీ పడలి.
- ఆర్టిస్టిక్ స్విమ్మింగ్‌లో తొలిసారి పురుషుల బరిలో నిలిచారు.
- సెయిలింగ్‌లో కైట్ ఈవెంట్స్‌ను ప్రవేశపెట్టారు.

**విశేషాలు**

**రికార్డులు**

- పారిస్ ఒలంపిక్స్ 2024లో 10 ప్రపంచ, 32 ఒలింపిక్ రికార్డులతో సహా మొత్తం 42 నమోదయ్యాయి.
- 100 మీ. పురుషుల పరుగు పందెంలో నోహ్ లైల్స్ 9.79 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకున్నాడు. 0.005 సెకన్ల తేడాతో జమైకా అథ్లెట్ థాంప్సన్ ను వెనుకకు నెట్టి నోవా లైల్స్ తొలిసారి ఒలింపిక్ చాంపియన్‌గా నిలిచాడు.
- 100 మీ. మహిళల పరుగులో సెయింట్ లూసియా దేశానికి చెందిన జూలియన్ ఆల్ఫ్రెడ్ (23) స్వర్ణ పతకం సాధించింది. ఈమె ఫైనల్‌లో తన లక్ష్యాన్ని 10.72 సెకన్లలో చేరి విజేతగా నిలిచింది. ఒలింపిక్స్‌లో 100 మీ. పరుగు అంటే జమైకా లేదా అమెరికా మాత్రమే గుర్తుంటాయి. కానీ 617 చ.కి.మీ. వైశాల్యం, లక్షా 80వేల జనాభా ఉన్న చిన్న ద్వీపం కరేబియన్ దీవుల నుంచి వచ్చిన జూలియన్ ఆల్ఫ్రెడ్ విజేతగా నిలిచింది.
- చైనా స్విమ్మర్ జాంగ్ యుఫీ ఈ ఒలింపిక్స్‌లో అత్యధిక పతకాలు (6) గెలిచిన అథ్లెట్‌గా నిలిచింది. ఆమె ఒక రజతం, 5 కాంస్యాలు గెలుచుకుంది.

**శరణార్థి జట్టుకు తొలి పతకం**

- వరుసగా మూడో పర్యాయం ఒలింపిక్స్‌లో పోటీపడ్డ శరణార్థి జట్టు తొలిసారి పతకం సాధించింది. బాక్సర్ సిండీ ఎన్‌గంబా కాంస్యం గెలిచింది. 37 మంది సభ్యుల శరణార్థి జట్టుకు ఒలింపిక్ ఆరంభ వేడుకల్లో పతాకధారిగా వ్యవహరించింది.

**గోల్డెన్ స్లామ్**

- నొవాక్ జొకోవిచ్ ఒలింపిక్స్ తుది పోరులో అల్కారజ్ (స్పెయిన్)ను ఓడించి స్వర్ణ పతకం సాధించాడు. నాలుగు గ్రాండ్ స్లామ్‌లు.. ఆస్ట్రేలియన్, ఫ్రెంచ్, వింబుల్డన్, యూఎస్‌ఏ ఓపెన్‌లు, ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించినప్పుడు గోల్డెన్ స్లామ్ లభిస్తుంది. దీంతో నొవాక్ జొకోవిచ్ (సెర్బియా)కు 2024లో గోల్డెన్ స్లామ్ సాధించాడు. ఈ గోల్డెన్ స్లామ్ సాధించినవారు..
- స్టెఫీగ్రాఫ్ (జర్మనీ), 1988
- ఆండ్రీ అగస్సీ (యూఎస్‌ఏ),1999
- రఫెల్ నాదల్ (స్పెయిన్), 2010
- సెరెనా విలియమ్స్ (యూఎస్‌ఏ), 2012

**అతి పిన్న వయస్కుడు**

- అమెరికా అథ్లెట్ క్విని విల్సన్ (16 ఏండ్లు) 4×400 ట్రాక్ అండ్ ఫీల్డ్ రిలేలో జట్టు సభ్యుడు. ఈ పోటీలో అమెరికా స్వర్ణ పతకం సాధించింది.

**మిజైన్ లోపెజ్**

- క్యూబా దేశానికి చెందిన రెజ్లర్ మిజైన్ లోపెజ్ 2008 బీజింగ్ నుంచి 2024 పారిస్ ఒలింపిక్స్ వరకు వరుసగా 5 స్వర్ణాలు సాధించాడు.

**వియాలెటా బార్డిలౌస్కాయా (బెలారస్)కు తొలి పతకం**

- ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో రష్యా, బెలారస్ క్రీడాకారులు టీం ఈవెంట్‌లో పాల్గొనకుండా నిషేధం విధించారు. రష్యా, బెలారస్ పాస్‌పోర్టులు కలిగిన క్రీడాకారులు వ్యక్తిగత విభాగాల్లో తటస్థ అథ్లెట్లుగా పాల్గొనేందుకు అనుమతిచ్చారు. దీంతో వియాలెటా బార్డిలౌస్కాయ (బెలారస్) సాధించిన పతకం తటస్థ కోటలోకి వచ్చింది.

**లియాన్ మర్చండ్**

- ఫ్రాన్స్‌కు చెందిన లియాన్ మర్చండ్ అత్యధికంగా నాలుగు స్వర్ణాలు సాధించాడు. 200 మీ. బ్రెస్ట్ స్ట్రోక్, 200 మీ. బటర్ ఫ్లై, 200 మీ. వ్యక్తిగత మెడ్లే, 400 వ్యక్తిగత మెడ్లేలో స్వర్ణాలు సాధించడంతో పాటు 4×100 మీ. మెడ్లే రిలేలో కాంస్యం నెగ్గాడు. సాధించిన నాలుగు పతకాల్లో ఒలింపిక్ రికార్డులను బద్దలు కొట్టడం విశేషం.

**అన్నదమ్ములకు స్వర్ణం**

- క్రొయేషియా రోయింగ్ క్రీడాకారులు, అన్నదమ్ములైన మార్టిన్ సింకోవిచ్, వాలెంటా సింకోవిచ్ ఒలింపిక్ క్రీడల్లో వరుసగా మూడో స్వర్ణం సాధించారు. లండన్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం నెగ్గిన సోదరులు ఆ తర్వాత జరిగిన రియో, టోక్యో, పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణాలు సాధించారు.

**డుప్లాంట్**

- పోల్‌వాల్ట్ అంటేనే సెర్గీ బుబ్కా (ఉక్రెయిన్) గుర్తుకువచ్చేవాడు. పారిస్ ఒలింపిక్స్‌లో పోల్‌వాల్ట్‌లో స్వీడన్ దేశానికి చెందిన డుప్లాంట్ స్వర్ణంతో పాటు ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.
- ఇతడు 6.25 మీటర్లు ఎత్తు ఎగిరి తన పేరిట ఉన్న రికార్డు (6.24 మీ.)ను బద్దలుకొట్టాడు. ఇతడు తొమ్మిదో సారి ప్రపంచ రికార్డు సృష్టించడం విశేషం. వరుసగా రెండోసారి స్వర్ణం సాధించాడు.

**సిఫాన్ హసన్**

- నెదర్లాండ్స్‌కు చెందిన సిఫాన్ హసాన్ పారిస్ ఒలింపిక్స్‌లో 5,000 మీ., 10,000 మీ. విభాగాల్లో కాంస్య పతకాలు సాధించి, మారథాన్‌లో స్వర్ణం సాధించడంతో పాటు ఒలింపిక్ రికార్డు నమోదు చేసింది. 42.195 కి.మీ దూరాన్ని సిఫాన్ 2 గంటల 22 నిమిషాల 55 సెకన్లలో పూర్తి చేసి ఒలింపిక్ రికార్డును నెలకొల్పడంతో పాటు మూడు ఈవెంట్లలో పతకాలు గెలిచిన తొలి మహిళా అథ్లెట్‌గా సిఫాన్ గుర్తింపు పొందింది.
- గతంలో పురుషుల్లో చెక్ రిపబ్లిక్ (1952 హెల్సింకి ఒలింపిక్స్) ఆటగాడు ఎమిల్ జటోపెక్ 5,000 మీ., 10,000 మీ., మారథాన్‌లలో మూడు పతకాలు సాధించి రికార్డు సృష్టించాడు.

**బాస్కెట్‌బాల్**

- వరుసగా అమెరికా 8 సార్లు స్వర్ణాలు సాధించి రికార్డు నెలకొల్పింది.
- పతకానికి చేరువై కోల్పోయిన భారతీయులు


మిగతా 5,6 పేజీలో



అనంతారపు కృష్ణయ్య
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605


